# విశిష్టమైన వ్యక్తి కొరకు

మనం కలిసికొనకపోవచ్చు గాని నీవు విశేషమైనవాడవని నాకు తెలుసు. ఇది నాకు ఎలా తెలియునంటే, ఈ పాఠాలు నీతో పంచుకొనడానికి నిన్నుగూర్చి ఎవరో ఒకరు తగినంతగా ఆలోచించియుంటాడు. ఈ ప్రచురణను నీవు తీసికొని దాన్ని చదవనారంభించావంటే, ఆత్మ సంబంధమైన విషయాలలో నీకు ఎక్కువ అభిలాష ఉన్నదని నాకు తెలుసు. ఇప్పుడు – యిక్కడ అనేవాటి విషయంలోనే అనేకులు అభిలాష కనుపరచుతున్న ఈ లోకంలో, ఇది నిన్ను చాలా ప్రత్యేకమైన వ్యక్తిగా చేస్తుంది.

"దేన్ని గూర్చి యిది అంతా?" అని నీవు ఆశ్చర్యపడవచ్చు. "రక్షణకొరకు ప్రతివాని మార్గదర్శి" అనేది దీని పేరు; నిత్య రక్షణ అనేది తీవ్రమైన బైబిలు పఠనమై ఉంది.

బడిలో – గణితము, చరిత్ర – వంటి అంశాలను నీవు చదివియుండవచ్చు – కాని రక్షణ అనేదానికంటే ప్రాముఖ్యమైన అంశాన్ని నీవు ఎన్నడు చదివియుండకపోవచ్చు. దేవుడు ఉన్నట్టయితే (ఆయన ఉన్నాడని అనేకులు నమ్ముతారు), పరలోకము ఉన్నట్టయితే, (మరణానంతరం జీవితం ఉందని కూడ అనేకులు నమ్ముతారు), అప్పుడు దేవుని ఎలా ఆనందింపజేయాలి, మనం మృతిపొందిన పిమ్మట పరలోకం ఎలా వెళ్లాలి అనేవి అతి ప్రాముఖ్యమైన సంగతులై ఉంటాయి.

మన పాఠం యొక్క ఉద్దేశం మీద దృష్టి నిలపడానికి గాను, నేను దీన్ని యిలా చెప్పుతాను:

**లక్ష్యము: నిత్య జీవము**

బైబిలు తెలిపే ప్రతిదానిని గూర్చి మనం చదువలేకపోవచ్చు. క్రైస్తవుడుగా మార్పు చెందడం ఎలాగు, నేడు దేవుని ఆనందింపజేయడం ఎలాగు, నిత్యము దేవునితో జీవించడానికి నిశ్చయం కలిగియుండడం ఎలాగు అనే విషయాలమీద మన పఠనాన్ని కేంద్రీకరించుదాం.

జవాబులు కనుగొనడానికి మనం బైబిలు ఉపయోగించుదాం, ఎందుకంటే నిజంగా దేవుని మనం ఎలా ఆనందింపజేయాలో తెలిసికొనడానికి ఆయన గ్రంథమునొద్దకు వెళ్లడమే మార్గం. మతాన్ని గూర్చి మనందరికి మన సొంత తలంపులు కలిగియుండగా, నీవు నేను ఏమనుకునేది ముఖ్యం కాదుగాని, బైబిలు ఏమి అంటుంది అనేది ప్రాముఖ్యమైన విషయమైయుంది.

ఇది బైబిలు పఠనమై ఉండడంవలన, మనం అనేక లేఖన భాగాలను చూస్తూ ఉంటాం. ఆధునిక సంకలనం న్యూ అమెరికన్ స్టాండర్డ్ బైబిలును ఆంగ్ల వ్యాసాల్లో ఉపయోగించుతున్నాను. కొన్ని వచనాలు అందులోనుండి ఉదహరించబడ్డాయి, తక్కిన

వాటిని ప్రస్తావించుకొంటూ పోతాను. అయితే తెలుగులో బైబిలు సొసైటీవారు ప్రచురించిన బైబిలులోని ప్రతి లేఖన భాగాన్ని పరీక్షిస్తూ ఉందు. నీవు వేరే ఆంగ్ల తర్జుమాను ఉపయోగిస్తున్నట్టయితే,[1] పదాలు కొంచెం వ్యత్యాసంగా ఉండవచ్చుగాని; ఆధారపడదగిన తర్జుమా నీ వద్ద ఉన్నంతవరకు, ప్రాథమికంగా వాటి అర్థం అంతా ఒకటే. మనం కలిసి పఠిస్తుండగా, విస్తృతంగా ఉపయోగింపబడుతున్న తర్జుమాలు, అంటే (KJV) King James Version, (NIV) the New International Version, and (NASB) the New American Standard Bible అనే వాటినుండి నీకు ఎదురుపడుతుంటాయి.

బైబిలు పఠనం నీకు క్రొత్తదైయుంటే, ఆయా పుస్తకాలను కనుగొనడానికి విషయ సూచికను ఉపయోగించుకోవచ్చు. "2 పేతురు 3:15, 16" వంటి ఉల్లేఖనాలను నీవు చూచినప్పుడు, "2 పేతురు" అనేది పుస్తకం పేరు, కోలన్ (:) కు ముందున్న సంఖ్య అధ్యాయాన్ని సహితం సూచిస్తుంది, కోలన్ (:) తరువాత సంఖ్య వచనాన్ని సూచిస్తుంది. అప్పుడప్పుడు, వచనాల సంఖ్య సహితం సూచింపబడినట్టు నీవు చూస్తావు; ఉదాహరణకు, "వివి: 15బి, 16 వ." అనేది, 15వ వచనంలో రెండవ పద ప్రయోగంనుండి 16వ వచనంవరకు చూడమని అర్థం (పూర్తి వాక్యాలుగా వచనాలు విభాగింపబడలేదు).

నీవు ఒక లేఖన భాగం చదివిన తరువాత, ఆ వచనానికి ముందు వెనుకలు చదివి చూడు. వచనాలను వేరుచేసి అవి బోధించనివాటిని చూపుటకు ఉపయోగించే ప్రమాదముంది. అలా జరుగుటకు వీలులేదు! (2 పేతురు 3:15, 16 వచనాలు లేఖనాలను అపార్థం చేయుటను గూర్చి చెప్తుతుంది.)

దీనిని ముద్రణ రూపంలోని సంభాషణ అనుకోకు, కాని వ్యక్తిగతమైన పఠనం ఒకరితో ఒకరు చదువుతున్న విధానంలో ఈ రచనను కొనసాగించాను. చేతిలో కలమో లేక పెన్సిలో ఉంచుకో:

- చదువుతున్నది ప్రాముఖ్యమైనదని నీకు తోచినప్పుడు, దాన్ని గుర్తుపెట్టుకో.
- ఒక ఆలోచనతో నీవు సమ్మతించనప్పుడు, దాన్ని గుర్తుపెట్టు.
- నీకు ప్రశ్న వచ్చినట్టయితే, అంచులో దాన్ని వ్రాయి.

ఒక భాగాన్ని ముగించిన తరువాత, ఈ పుస్తకాన్ని నీకు ఎవరు యిచ్చారో ఆ స్నేహితుని కలిసికో. మీరు కలిసికొనినప్పుడు, నీ ఆలోచనలను అతనితో పంచుకోవచ్చు, నీ ప్రశ్నలను అడుగవచ్చు, ప్రశ్నలను అడగడానికి ఎన్నడూ వెనుకాడకు. ప్రశ్నలు అజ్ఞానిగా నిన్ను చిత్రించవు; నీవు ఆలోచిస్తున్నట్టు ప్రశ్నలు తెలియజేస్తాయి.

అప్పుడప్పుడు, నీకు ప్రశ్న వచ్చినప్పుడు, నీవు ఇంకా చదవాలి అని చెప్పబడవచ్చు. జవాబు తరువాత పాఠంలో కన్పించవచ్చు – లేదా జవాబు యివ్వబడినప్పుడు నీవు గ్రహించడానికి యితరమైన పూర్వగాథ తెలిసికోవలసిన అవసరం ఉండవచ్చు. నీ ప్రశ్నలు ప్రాముఖ్యమైనవని గుర్తుంచుకో, వాటిలో ప్రతి ఒక్కటి చివరికి సందర్భానుసారంగా చెప్పబడుతుందనేది నిశ్చయం.

మన పఠనాన్ని ప్రారంభింపక ముందు, ఈ క్రింది ప్రశ్నలను పూరించు. నీ స్నేహితుడు నిన్ను ఎరుగడానికి యిది బాగా పనిచేస్తుంది. తరువాత పాఠంలో దీన్ని గూర్చి మరల సూచింపబడుతుంది. కోరబడిన సమాచారమేమో నీకు నిశ్చయంగా తెలియకపోతే, నీవు ఎరిగిన మట్టుకే చేయి. కావాలనుకుంటే వివరణతో కూడిన వ్యాఖ్యానం చేయి. వందనాలు!

మనం పఠిస్తుండగా, దేవుడు మనందరిని ఆశీర్వదించాలని నా ప్రార్థన.

**డేవిడ్ రోపర్**

పేరు ______________________________

1. నేను రక్షింపబడినప్పుడు: ______________________________
2. నేను రక్షింపబడిన తరువాత, బాప్తిస్మం పొందక ముందు, ఎంత కాలం తరువాత: ______________________________
3. నేను బాప్తిస్మము పొందక ముందు ఒప్పుకోలు జరిగించాను: ______________________________
4. నేను బాప్తిస్మం పొందడానికి కారణం: ______________________________
5. నేను బాప్తిస్మం పొందింది ఎలా (చిలకరింపా, కుమ్మరింపా లేక ముంచడమా): ______________________________

ఇతర సమాచారం/ ప్రశ్నలు:

______________________________
______________________________
______________________________
______________________________

---

సూచనలు

[1]పాత నిబంధనలో ఎక్కువ భాగం ఆదిలో హెబ్రీ భాషలో వ్రాయబడింది, క్రొత్త నిబంధనయైతే కొయినే గ్రీకులో వ్రాయబడింది. (“*Koine*” అంటే “సాధారణమైన” క్రొత్త నిబంధన వ్రాయబడే దినాల్లో కొయినే గ్రీకు సరాసరి మనుష్యునిచే మాట్లాడబడేది.) బైబిలు అనేక భాషలలోనికి తర్జుమా చేయబడింది. King James Version అనే తర్జుమా అనేకులు వాడుతూ ఉంటారు (common లేక Authorized Version of 1611 అని కూడా దీనిని పిలుస్తారు). బాగా తెలిసిన పదాలు ఉండే తర్జుమాను కొందరు వాడ ప్రయత్నిస్తారు. (రెండు రకాలైన ఉద్దేశం ఉన్నట్టు చివరి నోట్సు సూచిస్తుంది: (1) పదాలను వివరించడానికి మరియు (2) హెచ్చయిన సమాచారాన్ని అందించడానికి. నీవు చదివే దానితో నీవు కంఫర్టబుల్‌గా ఉన్నట్టయితే, చివరి నోట్సు చెక్ చేయనవసరం లేదు.)

# మార్గంలో నీవు అడిగే ప్రశ్నలు

**“అపొస్తలుడైన పౌలు” ఎవరు?**

పౌలు మొదట్లో “సౌలు” అని పిలువబడేవాడు. అతడు ఒక యూదుడు, మోషే ధర్మశాస్త్రమందు పట్టుదలగలవాడు (ఫిలిప్పీ. 3:5, 6). సంఘు స్థాపనా నంతరం, అతడు క్రైస్తవులను హింసింపనారంభించాడు (అపొ. 7:58; 8:1, 3; 9:1, 2). అపొస్తలుల కార్యాలు 9, 22, 26లనే మూడు అధ్యాయాలలో అతని మార్పు యొక్క కథనం తెలియవస్తుంది. తన అపొస్తలుడుగా ఉండడానికి ప్రభువు అధికృతనిచ్చాడు (రోమా 1:1; 1 కొరింథీ. 1:1). అన్యజనులకు అంటే యూదేతరులకు అతడు అపొస్తలుడుగా పని జరిగించాడు (అపొ. 9:15; రోమా 11:13; 1 తిమోతి 2:7). క్రొత్త నిబంధనలో సగం పుస్తకాలకంటె ఎక్కువనే రచించాడు (రోమానుండి ఫిలేమోను పత్రికవరకు).

**పౌలు దైవప్రేరేపితులైన యితర ఏ లేఖకులు చెప్పిన లేక వ్రాసినది వ్యత్యాసమై ఉంటుందా?**

అవును! క్రొత్త నిబంధన అంతా: క్రీస్తు నేరుగా చెప్పింది, దైవప్రేరేపితులైన మనుష్యులచేత చెప్పించింద్రై ఉంది. ప్రభువు యొక్క మరణానికి ముందు, ఆయన తన అపొస్తలులకు చెప్పిందంతా వారికి జ్ఞాపకం చేయడానికి సహాయపడేలా పరిశుద్ధాత్మను పంపుతానని ఆయన వారికి తెలిపాడు (యోహాను 14:26; యోహాను 16:13 చూడు). వారు బోధించినవాటి విషయంలో పౌలును తక్కినవారును ఆత్మచేత నడిపింపబడ్డారు (1 కొరింథీ. 2:12, 13 చూడు). ప్రభువైన యేసు మత్తయి 10:40లో చెప్పిన దానిని చదువు. నీవు అపొస్తలుల యొక్క ఉపదేశాన్ని నిరాకరించినట్లయితే, నీవు క్రీస్తును నిరాకరించుచున్నావు సరిగదా – దేవుని కూడా నిరాకరించుచున్నావు.

**“ఘనత్వముగల ఉత్తరువు” అంటే ఏమిటి?**

ఆయన ఆరోహణానికి ముందు ప్రభువు తన శిష్యులైనవారికి అప్పగించిన ఆజ్ఞను సాధారణంగా యిలా సూచించడం జరిగింది (మత్తయి 28:18-20; మార్కు 16:15, 16; లూకా 24:46, 47లను చూడు). “సర్వలోకమందు” ప్రతి దేశంలోని ప్రతి వ్యక్తికి సువార్తను ప్రకటించుమని ఈ ఘనత్వముగల ఉత్తరువు యొక్క సందేశమైయుంది.